SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 172 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 01-10-2026

అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?



- చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.
- మంగళవారం రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు.
- "దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే.

ప్రొద్దుటూరు: చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

- పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి.. 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం: సీఎం చంద్రబాబు
- ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- వర్చువల్ కోర్సులతో స్కిల్స్ పెంచుకోవాలని సూచన
- తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వద్దని ఆదేశాలు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన
- 'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తెలిపారు.
- 130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు.

ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ



'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మిగతా 2లో

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే



- 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు.

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ మిగతా 2లో

కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.



ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో మిగతా 2లో

సీ-ఈసీని తక్షణమే తొలగించాలి

- సీఈసీపై ఒత్తిడి తెస్తున్నందుకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి
- తొలగించిన ఓటర్ల పేర్లను మళ్లీ జాబితాలో చేర్చాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానం



ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అంశంలో పారదర్శకతకు తూట్లు పొడిచి, ఓటర్ల ప్రాథమిక హక్కును హరించేలా వ్యవహరిస్తున్న ప్రధాన ఎన్నికల మిగతా 2లో

ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం



- టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి
- విశాఖ రాజధాని విషయంలో జగన్ యూటర్న్ తీసుకున్నారని విమర్శ
- అమరావతే ఏపీకి రాజధాని అని వ్యాఖ్య
- అమరావతిని కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని సూచన
- లిక్కర్ కుంభకోణంతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కేవలం కమ్మ, క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం అవసరమని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖ పట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ, వైసీపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరకపోయినా మిగతా 2లో

- ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు
- పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు.
- ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
- ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు.
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు.
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.
- ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు.

మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా
ఉద్యోగుల వల్లే

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలి



పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. మిగతా 2లో

రాహుల్ జేజమ్మ దిగివచ్చినా
మోదీని ఓడించలేరు



- విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- 'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
- ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.

'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో

రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35..
ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు..

- ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.
- కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు.



ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని ఏఐసీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మిగతా 2లో

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'



సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయొద్దు

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూరైంది.

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూరైంది. ఈ సందర్భంగా మిగతా 2లో

అవసరమైన న్యాయ సహాయం
పార్టీ నుంచి అందిస్తాం

వైఎస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు

- వైయస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు
- 600 ఎకరాల లంక భూముల వ్యవహారంపై ఫిర్యాదు
- తమకు న్యాయం జరిగేలా అండగా నిలవాలని విజ్ఞప్తి
- కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.



తాడేపల్లి : కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని మిగతా 2లో

కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి తెస్తారు. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటల కనీస మద్దతు ధరలను (మీఎా) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది

కుసుమకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675, ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 చొప్పున పెంచింది

మసూర్ పప్పుకు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 పెంపు లభించింది

పెరిగిన ధరలతో గోధుమ మీఎా రూ.2,610, శనగ రూ.5,958, మసూర్ రూ.7,390, ఆవాలు రూ.6,613, కుసుమ రూ.7,215, బార్లీ రూ.2,286కు చేరింది

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమని కేంద్రం వెల్లడి

గ్రీన్ ఎనర్జీ కారిడార్-3కు కేంద్ర కేబినెట్ ఆమోదం

రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం

50 గిగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు

2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పథకాన్ని పూర్తి చేయాలని లక్ష్యం

కేంద్ర ఆర్థిక సాయం రూ.54,082 కోట్లు

విద్యుత్ ప్రసార ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచేందుకు ఈ పథకం దోహదం

సీఈసీని తక్షణమే తొలగించాలి

కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని, సీఈసీపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి?చనందుకు, ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు సైతం రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పలు రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని, ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను మళ్లీ చేర్చాలని డిమాండ్ చేసింది. తమ అర్హతను తామే నిరూపించుకోవాల్సిన భారాన్ని పౌరులపై మోపుతూ, పారదర్శకమైన రక్షణలు లేకుండా హడావిడిగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా ఆక్షేపించింది. ఎన్నికల సంఘం పనితీరుతోపాటు ఎస్ఐఆర్ వివాదంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ మంగళవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌చార్జిలు, ముఖ్యమంత్రులతోపాటు పలువురు కీలక నాయకులు హాజరయ్యారు.దేశంలో ఎన్నికల ప్రక్రియను ఓ క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని సీడబ్ల్యూసీ ఆగ్రహం వ్యక్తంచేసింది. బీజేపీ పాలనలో జరుగుతున్న ఓట్ల చోరీపై కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని ప్రజల వద్దకు, అందుబాటులో ఉన్న ప్రతి వేదికకూ తీసుకెళ్లినట్లు గుర్తు చేసింది. బిహార్‌లో ఓటరు అధికార్ యాత్ర, కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాలో ఓటర్ల జాబితాల్లో అవకతవకలను బహిర్గతం చేస్తూ రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాల గురించి ప్రస్తావించింది. .

ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం

ఈ రెండు పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించవని, కేవలం పదవుల కోసమే పనిచేస్తాయని ఆరోపించారు.చంద్రబాబు తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికి, జగన్ తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తారని సాయిరెడ్డి విమర్శించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల అప్పు తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టు గానీ, యువతకు ఉద్యోగాలు గానీ రాలేదని అన్నారు. ఒక పార్టీకి కుల పిచ్చి, మరో పార్టీకి మత పిచ్చి పట్టుకుందని దుయ్యబట్టారు. తాను పెట్టబోయే కొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా తాను సీఎం కాబోనని, అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.రాజధాని మార్పు అవివేకమని, అమరావతిని అన్ని కులాలు, మతాల రాజధానిగా అభివృద్ధి చేయాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి మాట తప్పిన వైసీపీ... ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' అంటూ జగన్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు.లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, రాజ్ కెశిరెడ్డి వల్లే ఆ వ్యవహారం జరిగిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి తనను జగన్ వద్ద విలన్‌గా చిత్రీకరించి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కుట్రలతో తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త పార్టీ పేరును ప్రకటించి, ఆ తర్వాత పాదయాత్ర చేపడతానని ఆయన వెల్లడించారు. నా రాజకీయ జీవితంతో ఎంతో ముడిపడిఉన్న ఉత్తరాంధ్ర ప్రజలను మీడియా మిత్రుల ద్వారా కలుసుకోవడం చాలా సంతోషం. ఉత్తరాంధ్ర అంటే నాకు ఒక ఎమోషన్. ఇక్కడ నేను నివాసం కూడా ఏర్పాటు చేసుకున్నాను. ఉత్తరాంధ్ర అన్నది.. నా హృదయంలో, నా జీవితంతో ముడిపడి ఉంది. ఈరోజు వైసీపీ, టీడీపీలు కాకుండా, మూడో ప్రత్యామ్నాయం ఎందుకు అవసరం అన్న దానిపై నేను గతంలో రెండు ప్రెస్ మీట్స్ లో మాట్లాడాను.

రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నప్పటికీ.. ఆయనలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఈటల మీడియాతో మాట్లాడారు. సర్‌పై ఉద్యమంతో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కానుందని అన్నారు. ప్రధాని మోదీ కల అయిన 'కాంగ్రెస్ ముక్త భారత్'ను రాహుల్‌గాంధీ నిజం చేయబోతున్నారని ఎంపీ అర్వింద్ అన్నారు. గెలవడం చేతకాక.. రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఈసీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్లాంపల్లి 132కే వీస్ స్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?

రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు. వంగవీటి మోహన్ రంగాను చంపింది ఎవరు? అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా? అని అన్నారు."దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే. పచ్చి అబద్ధాల ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడంలో చంద్రబాబు దిట్ట. దస్తగిరి, సునీల్ యాదవ్‌తో చౌకబారు మాటలు మాట్లాడిస్తున్నది సునీత కాదా? వివేక హత్య అంతి లాభం చంద్రబాబు, టీడీపీకే వివేక హత్య విషయంలో చంద్రబాబుకు ఎంత లాభపడాలో సునీత అంత లాభపడుతున్నారు" అని తెలిపారు. దస్తగిరి, సునీల్ యాదవ్ మీద సునీతకు ఎందుకు ఇంత ప్రేమ అని ప్రశ్నించారు. తండ్రిని హత్య చేసిన వారికి శిక్షపడాలన్న కోరిక సునీత ఉందా? అని అన్నారు.సంపద సృష్టిస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు అప్పులు పంచుతున్నాడని రాచమల్లు అన్నారు. "డీఎస్సీలో ఉద్యోగాలను అమ్ముకుంటున్నాడు. సూపర్ సిక్స్ సంక్షేమాన్ని ఇళ్లకే పంపుతానని సూపర్‌గా మోసం చేస్తున్నాడు. ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించి..ఇప్పుడు వాళ్లందర్నీ రోడ్డుకీడ్చాడు. రైతులకు తేనెపూసిన మాటలు చెప్పాడు...ఇప్పుడు రైతులు కరువు కోరల్లో చిక్కి శల్యమవుతున్నాడు.వీటన్నిటినీ డైవర్ట్ చేయడానికి ఏదో ఒక అబద్ధాన్ని తెరమీదకు తెస్తాడ. వాటిలో టీవీ సీరియల్స్‌లా అంతులేని కథలా వివేకా హత్య, లిక్కర్ కేసులు ఆయన తెరమీదకు తెస్తాడు. ఈ రెండు కేసులకు చంద్రబాబు రాజకీయ జీవితం సమాప్తం అయ్యే వరకూ ముగింపు ఉండదు.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే

భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

ఆసియా క్రీడల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు.దీనిపై సీఎం స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇవాళ ఉదయం ఆయన పయనమయ్యారు. ఇవాళ, రేపు రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో ఆయన రాజకీయ, పరిపాలనా సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు అసోంకు చెందిన ఓ టీవీ, పత్రికా సంస్థ నిర్వహించే కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. అనంతరం రేపు ప్రతిష్టాత్మకంగా జరగనున్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార కమిటీ జఐజ సమావేశంలో పాల్గొననున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పని తీరు, ూ×= పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సీడబ్ల్యూ సీ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసీ పని తీరుపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఈసీ విషయంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికలు తదితర అంశాలపై ఈ సమావేశంలో పార్టీ చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై ఉత్కంఠ:

ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ పెద్దలతోనూ రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భేటీలో టీ కాంగ్రెస్?లో తాజా పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అయితే నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీ పెద్దలతో చర్చించే చాన్స్ ఉందని తెలుస్తోంది. సీఎం హస్తిన పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

పలువురు మంత్రులతో భేటీ!:

కేవలం రాజకీయ వ్యవహారాలకే పరిమితం కాకుండా రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా సీఎం ఈ టూర్?లో దృష్టి సారించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి పెండింగ్ నిధులు, విభజన హామీలు, ఆయా ప్రాజెక్టులకు అనుమతులపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు. ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు.

ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

నిలబెట్టుకుందని తెలిపారు. మిత్రులు పవన్ కల్యాణ్, మోదీతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో జెట్ స్పీడుతో ముందుకు సాగుతున్నామన్నారు. విశాఖ, మంగళగిరి, నేడు విజయవాడలో ఇన్ని వేల మందికి పట్టాలు ఇవ్వడం జీవితంలో మరచిపోనని అన్నారు. అరవై వేల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. రిజిస్ట్రేషన్ విలువ రూ.19 వేల కోట్లు కాగా.. మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లని వెల్లడించారు.

అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టాం..

130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు. అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. యాభై, అరవై ఏళ్ల కలను సాకారం చేశామన్నారు. నిన్నటి వరకు ఆస్తి ఉన్నప్పటికీ దానిని ఉపయోగించే పరిస్థితి లేదని.. ఇప్పుడు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి అని చెప్పుకొచ్చారు. 'ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వారికి పట్టాలు ఇచ్చాం.. ఇందుకు కృషి చేసిన మీ ఎమ్మెల్యేలు, అధికారులకు మీరు కృతజ్ఞత చెప్పాలి. ఎన్నికలలో మేము సుపరిపాలన అందిస్తామని చెప్పాం. మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం' అని అన్నారు.

అమ్ముకోవద్దు.. కాపాడుకోండి

ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని ముఖ్యమంత్రి అన్నారు. కూడు, గూడు, గుడ్డ పేదలకు ఇవ్వాలని అన్న ఎన్టీఆర్ మొదలు పెట్టారని.. అదే విధానాన్ని తాము అమలు చేసి పేదల గుండెలో ఆనందాన్ని నింపామని చెప్పారు. అబ్జక్షన్ లేని భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించి అమలు చేశామన్నారు. 'ఇది వారసత్వ హక్కు.. మీరు అమ్ముకోవద్దు.. కాపాడుకోండి' అని సూచించారు. పేదలు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. సాంకేతికి పరిజ్ఞానం ద్వారా సేవలను సులభతరం చేశామని చెప్పారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

రాజముద్రతో మీ ఆస్తులు మీకిచ్చాం..

2019-24 మధ్య ప్రభుత్వమే భూవివాదాలను ప్రోత్సహించిందని చంద్రబాబు విమర్శించారు. ప్రజల ఆస్తులపై వారి ఫొటోలు పెట్టుకున్నారని వైసీపీపై మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వంలో నా ఫొటో లేదు, నా మిత్రుడు పవన్ కల్యాణ్ ఫొటో లేదు. కేవలం ప్రభుత్వం రాజముద్రతో మీ ఆస్తులు మీకు ఇచ్చాం' అని వెల్లడించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ఆస్తులు కొల్లగొట్టాలని చూశారని ఆరోపించారు. కీలుబొమ్మల్లాగా ప్రజలను ఆడించాలని చూస్తే ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. తాము ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని.. పేదల ఆస్తులకు భద్రత, భరోసా కల్పించామని చెప్పారు. రూపాయి కూడా లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు.

వేగంగా అభివృద్ధి పనులు..

రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని సీఎం తెలిపారు. అన్ని రహదారుల నిర్మాణం చేశామని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు ఇచ్చామని.. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తున్నామని చెప్పారు. వైసీపీ గొడ్డలి పార్టీ పట్టిసీమకు అడ్డుపడితే... తాము కట్టి చూపామన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్దకు 490 టీఎంసీల నీరు గోదావరి నుంచి మళ్లించామన్నారు. ఈ ఏడాది వర్షాలు లేవని.. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు ఇచ్చామని తెలిపారు. 14 వందల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వెళుతున్నాయని, వంద టీఎంసీల నీరు తెస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు.

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

'మీకు హామీ ఇస్తున్నా.. పోలవరం పూర్తి చేస్తాం... నీటిని కృష్ణా డెల్టా, రాయలసీమకు మళ్లిస్తాం. కొంతమంది స్వార్థపరులు వారు బాగుంటే చాలు అనుకుంటారు. మేము అందరూ బాగుండాలని, ఆనందంగా ఉండాలని కోరుకుంటాం. గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నీటి కొరత ఉండదు. భవిష్యత్తులో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా పుష్కరాల సమయానికి గోదావరి, కృష్ణా నీరు పుష్కలంగా మనకి వస్తాయి. అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు. పేదలకు ఆదాయ మార్గాలు చూపి జీవన ప్రమాణాలు పెంచాలి. రేపు ఉదయం ఆరు గంటలకే గుడ్ మార్నింగ్ చెప్పి పెన్షన్ అందిస్తాం. ఉద్యోగులకు ఆలస్యం అయినా.. పెన్షన్‌దారులకు ఆలస్యం చేయకుండా అందిస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది. భవిష్యత్తులో ఏసీ బస్సులే కొంటాం.. పేదలు అందులోనే ప్రయాణం చేయాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందిస్తున్న సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో వసతులపై చర్చించారు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. రియల్‌టైమ్‌లో పనిచేసేలా ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.

రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35.. ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఉల్లి ధరల పెరుగుదల నేపథ్యంలో కిలో రూ.35 చొప్పున రైతుబజార్లలో బుధవారం నుంచి విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి, నెలకు రెండు కిలోల చొప్పున సరఫరా చేయనున్నారు. తొలి విడతగా విజయవాడలోని అన్ని రైతుబజార్లలో రాయితీ ధరకు ఉల్లిపాయ

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీ రద్దు చేయాలి...!

జర్నలిస్టులను విస్మరించి ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రాధాన్యతా..?

ఫోర్త్ ఎస్టేట్‌ను బలహీనపరిచే విధానాలు వద్దు..!

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రాధాన్యత ఇస్తే వాలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించాలి...!

జీరో బడ్జెట్ పాలిటిక్స్ నాయకుడు నౌషాద్ డిమాండ్



కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 30, (సీమకిరణం న్యూస్) : సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీని రద్దు చేయాలని జీరో బడ్జెట్ పాలిటిక్స్ నాయకుడు నౌషాద్ డిమాండ్ చేశారు. కర్నూలులోని నరసింహారెడ్డి నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్షరాన్ని నమ్ముకుని జీవిస్తున్న జర్నలిస్టులను విస్మరించి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తోందని, జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పట్టించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని నౌషాద్ తెలిపారు. ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మకంగా పరిశీలించే జర్నలిస్టులకు బదులుగా ప్రభుత్వాన్ని సమర్థించే సోషల్ మీడియా వర్గాలకు ప్రోత్సాహం లభిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులపై సమగ్ర సర్వే నిర్వహించి, వారి సంక్షేమం కోసం కేంద్ర నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక జర్నలిస్టుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

వాలంటీర్ వ్యవస్థను పునరుద్ధరించాలి...

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ఎంపానెల్‌మెంట్ పాలసీని కొనసాగిస్తే, గతంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసిన వాలంటీర్ వ్యవస్థను కూడా వెంటనే పునరుద్ధరించాలని నౌషాద్ కోరారు. వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంతో పాటు, చదువురాని వారు, వృద్ధులు, అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా ఇంటింటికీ వెళ్లి సేవలందించారని తెలిపారు. కేవలం గౌరవ వేతనంతో సేవలందించిన వాలంటీర్లకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 120వ సచివాలయ వాలంటీర్ కే. ప్రశాంత్, 119వ సచివాలయ వాలంటీర్ పి. పరుశురాముడు, 117వ సచివాలయ వాలంటీర్ వై. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళంపల్లిలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు

సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ



ప్యాపిలి, సెప్టెంబర్ 30 (సీమ కిరణం న్యూస్): ప్యాపిలి మండల పరిధిలోని వెంగళంపల్లె గ్రామంలో అంగన్వాడీ ఉత్సవాలను బుధవారం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, తల్లులకు పోషకాహారం ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం తీసుకోవాల్సిన విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. గర్భిణులు, బాలింతలు, అంగన్వాడీ కార్యకర్తలతో పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు



ప్యాపిలి సెప్టెంబర్ 30 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య (శానిటేషన్) కార్మికులు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విధుల్లో భాగంగా ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం, పారిశుధ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్నారని, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు చంద్ర,గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాష



కర్నూలు ప్రతినిధి, సెప్టెంబరు 30, (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండలానికి రాయితీపై 500 క్వింటాళ్ల శనగ విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాష తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు శనగ విత్తనాలు చేరాయని, చేరుకులపాడు, వెల్దుర్తి రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన విత్తనాల నాణ్యతను పరిశీలించినట్లు పేర్కొన్నారు. రైతుల విత్తన నమోదు ప్రక్రియను కూడా పరిశీలించినట్లు తెలిపారు. మండలంలో రైతులకు సరిపడా రాయితీ శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి విత్తన కొరత లేదని స్పష్టం చేశారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే శనగ విత్తనాలను విత్తాలని సూచించారు. విత్తనాలు విత్తే ముందు తప్పనిసరిగా కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు.

శనగ విత్తనాల రాయితీ వివరాలు (క్వింటాల్‌కు):

పూర్తి ధర: రూ.9,000
35% రాయితీ: రూ.3,150
రైతు వాటా: రూ.5,850

రాయితీపై శనగ విత్తనాలు కావలసిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి విత్తనాలు పొందాలని వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాష కోరారు.

44 ఏళ్ల పోలీస్ సేవలకు ఘన సన్మానం

పదవీ విరమణ పొందిన ఎస్సై ఎస్. సోమ్ల నాయక్‌ను సత్కరించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 30 (సీమకిరణం న్యూస్) : 44 సంవత్సరాల పాటు పోలీసుశాఖలో సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ (అటాచ్‌మెంట్ : కర్నూలు పీసీఆర్) లో విధులు నిర్వహించిన ఎస్సై ఎస్. సోమ్ల నాయక్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 44 సంవత్సరాల పాటు పోలీసుశాఖలో సేవలందించిన సోమ్ల నాయక్‌ను అభినందించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ తర్వాత ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేవలం రూ.299కే ఫోన్..

ఆరు నెలల పాటు రీఛార్జ్ ఫ్రీ.. జియో సంచలన ఆఫర్..

ఫీచర్ ఫోన్లను ఇష్టపడేవారికి గుడ్ న్యూస్. జియో రూ.299కే ఫోన్ అందిస్తోంది. ఆరు నెలల పాటు ఉచిత రీఛార్జ్ ప్రయోజనాలు పొందవచ్చు. కీప్యాడ్ ఫోన్లను ఇష్టపడేవారికి ఇది మంచి ఫోన్ అని చెప్పవచ్చు. ఈ ఫోన్ ఫీచర్లు, స్పెసిఫికేషన్లు ఏంటి అనేది చూద్దాం. రిలయన్స్ జియో మరో బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. కేవలం రూ.299కే ఫీచర్ ఫోన్ అందించనుంది. జియో 10వ వార్షికోత్సవ ఆఫర్‌లో భాగంగా దీనిని తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. భారత్ టెలికాం రంగంలోకి జియో అడుగుపెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఫోన్ యూజర్లకు వార్షికోత్సవ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్‌లో భాగంగా రూ.1499కే 4జీ జియో భారత్ ఫోన్‌తో పాటు ఆరు నెలల పాటు రూ.1200 విలువ చేసే రీఛార్జ్‌ను ఉచితంగా అందించనుంది. దీంతో ఫోన్ రూ.299కే లభించినట్లు అవుతుంది. ఈ ఫోన్ కొనుగోలు చేస్తే ఆరు నెలల పాటు రీఛార్జ్ చేసుకోవాల్సిన పని లేదు. ఉచిత రీఛార్జ్ ప్రయోజనాలు లభిస్తాయి. అన్ లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చు.

ఆరు నెలల పాటు ఫ్రీ..

ఆరు నెలల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు ప్రతీ నెలా 14జీబీ డేటా పొందవచ్చు. 2జీ ఫోన్ రీఛార్జ్ కోసం నెలకు రూ.199 ఖర్చు అవుతుంది.

దసరాకు ఇంటికెళ్లేవారికి రైల్వేశాఖ గుడ్ న్యూస్..

ఈ మార్గంలో ప్రత్యేక రైళ్లు.. బుకింగ్స్ స్టార్ట్..



దసరా, దీపావళికి ఇంటికెళ్లేవారికి రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే పలు రైళ్లను తీసుకురాగా.. తాజాగా మరికొన్ని స్పెషల్ ట్రైన్లను ప్రకటించింది. వీటికి సంబంధించి ఇప్పటికే రిజర్వేషన్లను మొదలుపెట్టింది. దీంతో ఇప్పటినుంచే బుకింగ్ చేసుకోవచ్చు. దసరా, దీపావళి పండుగలు మరికొద్ది రోజుల్లో రానున్న క్రమంలో రైల్వేశాఖ అప్రమత్తమైంది. పండుగల సమయాల్లో ప్రయాణికులు రద్దీ భారీగా పెరగనుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పండుగల సమయాల్లో వివిధ కారణాలతో నగరాలు, పట్టణాల్లో నివసించేవారు తమ సొంతూళ్లకు వెళతారు. ఇందుకోసం ముందుగానే రైళ్లల్లో టికెట్లను బుక్ చేసుకుంటారు. రైళ్లల్లో ఫుల్ రద్దీ ఉంటుంది. దీంతో రైల్వేశాఖ స్పెషల్ రైళ్లను పండుగల సమయాల్లో పెద్ద సంఖ్యలో నడుపుతూ ఉంటుంది. దసరా, దీపావళి పండుగల కోసం ఇప్పటికే 100కిపైగా ప్రత్యేక రైళ్లను ప్రకటించగా.. తాజాగా మరికొన్ని రైళ్లను వెల్లడించింది. చర్లపల్లి-హజ్రత్ నిజాముద్దీన్, చర్లపల్లి- సాసారామ్ మార్గాల్లో స్పెషల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వేశాఖ ప్రకటించింది. చర్లపల్లి -- హజ్రత్ నిజాముద్దీన్ ట్రైన్(07021) ప్రతీ సోమవారం అందుబాటులో ఉంటుంది. ఇది అక్టోబర్ 19 నుంచి నవంబర్ 30 వరకు సర్వీసులు అందించనుంది. హజ్రత్ నిజాముద్దీన్ -- చర్లపల్లి(07022) రైలు ప్రతీ బుధవారం తిరగనుండగా..ఇది అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 2 వరకు సర్వీసులు అందించనుంది. చర్లపల్లి -- హజ్రత్ నిజాముద్దీన్(07023) రైలు అక్టోబర్ 20 నుంచి నవంబర్ 24 వరకు ప్రతీ మంగళవారం, హజ్రత్ నిజాముద్దీన్ -- చర్లపల్లి(07024) అక్టోబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు ప్రతీ గురువారం అందుబాటులో ఉంటుందని రైల్వేశాఖ తెలిపింది. దసరా, దీపావళికి రద్దీని అంచనా వేసి ఈ మార్గంలో ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేసింది. ఈ రైళ్లు కాజీపేట, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, భోపాల్, బీనా, ఝాన్సీ, గ్వాలియర్, ధౌల్‌పూర్, ఆగ్రా కాంట్, మధుర, కోసి కలాన్ రైల్వే స్టేషన్లలో ఆగనున్నాయి. వీటిల్లో ఏసీ 2-టైర్, ఏసీ 3-టైర్‌తో పాటు స్లీపర్ క్లాస్, జనరల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. చర్లపల్లి-సాసారామ్(07041) ప్రత్యేక రైలు అక్టోబర్ 8 నుంచి నవంబర్ 26 వరకు ప్రతీ గురువారం, సాసారామ్- చర్లపల్లి(07042) అక్టోబర్ 9 నుంచి నవంబర్ 27 వరకు ప్రతీ శుక్రవారం అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక రైల్లు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్షా, నాగ్‌పూర్ వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. వీటిల్లో ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లల్లో ఇప్పటికే రిజర్వేషన్లను రైల్వేశాఖ మొదలుపెట్టింది. దీంతో ఇప్పటినుంచే బుక్ చేసుకోవచ్చని రైల్వేశాఖ ప్రకటించింది. పండుగల సమయాల్లో ఈ రైళ్లను ప్రయాణికులు ఉపయోగించుకోవాలని రైల్వేశాఖ సూచించింది. త్వరలో మరికొన్ని ప్రత్యేక రైళ్లను రైల్వేశాఖ ప్రవేశపెట్టనుంది.

లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ షాకింగ్ న్యూస్..!

పెరగనున్న ఈఎంఐలు..? సామాన్యులపై భారం..

అక్టోబర్ తొలివారంలో ఆర్బీఐ కీలక సమావేశం జరగనుంది. ఆర్బీఐ మానిటరీ కమిటీ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సమావేశంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకోనుందని నిపుణులు చెబుతున్నారు. వడ్డీ రేట్ల పెంపు నిర్ణయం ఉండొచ్చని అంటున్నారు. ఇదే జరిగితే సామాన్యులపై ప్రభావం చూపనుంది. లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ షాకిచ్చేందుకు సిద్ధమవుతోంది. వడ్డీ రేట్లను పెంచే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వడ్డీ రేట్లను నిర్ణయించే రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. దేశంలో ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెరగడం, ఎల్‌నినో ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన క్రమంలో రెపో రేట్లను పెంచేందుకు ఆర్బీఐ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రానున్న సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 5.50 శాతానికి చేరవచ్చనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఆర్బీఐ గత కొద్ది నెలలుగా వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతోంది. దీంతో మారిన పరిస్థితుల క్రమంలో వడ్డీ రేట్లను ఖచ్చితంగా పెంచే అవకాశం కనిపిస్తోందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

అక్టోబర్ తొలివారంలోనే మీటింగ్..

అక్టోబర్ తొలివారంలో ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇదే జరిగితే లోన్ తీసుకున్నవారికి ఈఎంఐ మరింత పెరగనుంది. కొత్తగా లోన్ తీసుకునేవారికి కూడా అధిక వడ్డీ పడుతుంది. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరుగుతుంది. అధిక వడ్డీ వల్ల ఎఫ్‌డీలపై ఎక్కువ ఆదాయం లభిస్తుంది. గత కొద్ది నెలలుగా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం వల్ల ఈఎంఐలు చెల్లించేవారు ఊరట చెందుతున్నారు. ఇప్పుడు వడ్డీ రేట్లు పెంచితే వారిపై అదనపు భారం పడుతుంది. కేవలం ఫ్లోటింగ్ వడ్డీ రేటుపై రుణం తీసుకున్నవారికి మాత్రమే ఈఎఐంలు పెరుగుతాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేటుపై లోన్ తీసుకున్నవారికి ఎలాంటి నష్టం జరగదు. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతం ఉండగా.. 25 బేసిస్ పాయింట్ల మేర పెంచే అవకాశముందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

వడ్డీ రేట్ల పెంపుతో ఎవరిపై ప్రభావం..?

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండటంతో పాటు ఇంధన ధరల తీవ్రత క్రమంలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఆర్బీఐ నిర్దేశిత పరిమితిని దాటి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశముంది. దీనిని అదుపు చేయాలంటే ఖచ్చితంగా వడ్డీ రేట్లను పెంచక తప్పదని ఆర్బీఐ భావిస్తోంది.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ప్రణాళిక

శాంతియుత ఎన్నికలే లక్ష్యం

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 30, (సీమకిరణం న్యూస్): రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాలు, అక్కడి పరిస్థితులు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై వెల్దుర్తి ఎస్సై నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలింగ్ కేంద్రాలు, పోలీస్ పికెట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి వాటిపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఎన్నికల బందోబస్తుకు పటిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకుని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో వెల్దుర్తి ఎస్సై నరేష్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

44 ఏళ్ల పోలీస్ సేవలకు సీఐ సోమ్లా నాయక్‌కు ఘన సన్మానం





కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 30, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీకాంత్ పాటిల్ కార్యాలయంలో సీఐ సోమ్లా నాయక్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కైలాష్ నాయక్ హాజరై సోమ్లా నాయక్ దంపతులను బంజారా సమాజం తరఫున ఘనంగా సన్మానించారు. 44 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి సీఐ స్థాయి వరకు విధులు నిర్వహించిన సోమ్లా నాయక్ మచ్చలేని సేవలందించారని కైలాష్ నాయక్ కొనియాడారు. ఒకవైపు తాను నమ్ముకున్న పోలీస్ శాఖకు అంకితభావంతో సేవలందిస్తూ, మరోవైపు తన బంజారా జాతి ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూ భరోసా కల్పించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమ్లా నాయక్ దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. రాము నాయక్, శంకర్ నాయక్, నాగరాజు నాయక్, రంగస్వామి నాయక్, రాజు నాయక్, ఎల్ఐసీ వెంకటేష్ నాయక్‌తో పాటు పలువురు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రక్తంలో షుగర్ వేగంగా పెరుగుతుందా అయితే వీటిని తినండి




రక్తంలో చక్కెర పెరుగుదల అనేది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది మధుమేహం వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంటే సరైన ఆహారపు అలవాట్లు (Foods For Diabetics), ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా దీనిని చాలా వరకు నియంత్రించవచ్చు.కొన్ని ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీరు మీ బ్లడ్ షుగర్‌ని నియంత్రించుకోవాలనుకుంటే ఈ ఆర్టికల్ చదవాల్సిందే.పప్పులు- బీన్స్ పప్పులు- బీన్స్ లో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నెమ్మదిగా పెంచడానికి అనుమతిస్తాయి. ఇది కాకుండా పప్పులు, బీన్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి మీ రక్తంలో చక్కెర స్థాయిని అకస్మాత్తుగా పెరగనివ్వవు.పచ్చని ఆకు కూరలు పచ్చని ఆకు కూరల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచు సమృద్ధిగా ఉంటాయి. ఈ కూరగాయలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. మీ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.విదేశీయులకు పిల్లల దత్తతపై చైనా సంచలన నిర్ణయంఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు అధికంగా ఉండే ఆహారం చేపలు, వాల్‌నట్‌లు, చియా గింజలు వంటి ఆహారాలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వు ఆమ్లాలు ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో, రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి.ఫైబర్ అధికంగా ఉండే పండ్లు ఆపిల్, పియర్, బెర్రీస్ వంటి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఈ పండ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఫైబర్ మీ శరీరం చక్కెరను నెమ్మదిగా గ్రహించడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు.పెరుగుజీ పెరుగులో ప్రోటీన్లు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

ఎలక్ట్రిక్ సన్‌రూఫ్‌తో అదిరిపోతున్న కొత్త వేరియంట్




హ్యుందాయ్ మోటార్ ఇండియా తమ అప్‌డేట్ చేసిన 'వెన్యూ ఈఫ్లస్' వేరియంట్‌ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. దీని ధర రూ.8.23 ??లక్షలతో ప్రారంభమవుతుంది. కొత్త వేరియంట్ జోడింపుతో ఈ లైనప్‌లోమొత్తం వెన్యూ వేరియంట్‌ల సంఖ్య పదికి చేరింది.'వెన్యూ ఈఫ్లస్' మోడల్‌ను ఎలక్ట్రిక్ సన్‌రూఫ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, అడ్జస్టబుల్ ఫ్రంట్, రియర్ హెడ్‌రెస్ట్ వంటి సరికొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేశారు. ఇక కార్ ఇంటీరియర్ విషయానికి వస్తే 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, వీటికి టూస్టెప్ రిక్లైన్ ఫంక్షన్ ఇచ్చారు. ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ప్రయాణికులకు భద్రత కల్పిస్తాయి. డే అండ్ నైట్ అడ్జస్టబుల్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్, ప్యాసింజర్లు అందరికీ త్రీ-పాయింట్ సీట్ బెల్ట్, ఈఎస్‌సీ, హిల్ స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి.ఇక ఇంజిన్ గురించి చెప్పుకోవాలంటే 'వెన్యూ ఈఫ్లస్' 1.2-లీటర్ ఎన్ఏ పెట్రోల్ ఇంజన్‌తో ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఇంజిన్ కాన్ఫిగరేషన్ విషయానికి వస్తే.. 82 బీహెచ్‌పీ, 114 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ వెన్యూలో ఇప్పటికే ఈ, ఎస్, ఎస్ ప్లస్, ఎస్ ఎగ్జిక్యూటివ్, ఎస్ ప్లస్, ఎస్ఎక్స్, నైట్ ఎడిషన్, ఎస్ఎక్స్ వేరియంట్లు ఉన్నాయి. కొత్త ఈఫ్లస్ మోడల్ కావాలంటే 'వెన్యూ ఈ' వేరియంట్‌పై రూ. 29,000 అదనంగా ఖర్చవుతుంది.

ఇదెక్కడి అరాచకం బ్రో సామ్‌సంగ్ నుంచి
బడ్జెట్ కిల్లర్ మార్కెట్ షేక్ అవ్వడం పక్కా



టెక్ దిగ్గజ కంపెనీ సామ్‌సంగ్ మార్కెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వరుసగా గ్యాడ్జెట్లను తీసుకొస్తూ హాట్ టాపిక్‌గా మారుతుంది.కంపెనీ తాజాగా బడ్జెట్ ఫ్లాగ్‌షిప్ ఫోన్ త్వరలో మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఫోన్ లాంచ్ చేయడానికి ముందు దాని రెండర్‌లు లీక్ అయ్యాయి. ఇవి ఫోన్ హై క్వాలిటీ గల రెండర్‌లు అని క్లెయిమ్ చేయబడుతోంది. దీని కారణంగా ఫోన్ కలర్ వేరియంట్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఫోన్ నాలుగు కలర్ వేరియంట్‌లలో కనిపించింది. దీని పూర్తి వివరాలు తెలుసుకుందాం.లాంచ్‌కు ఎక్కువ సమయం మిగిలి ఉన్నట్లు కనిపించడం లేదు. ఫోన్‌పై పుకార్లు జోరందుకున్నాయి. ఫోన్ రెండర్‌లు లీక్ అయినట్లు ఆండ్రాయిడ్ హెడ్‌లైన్స్ పేర్కొంది. ఫోన్ డిజైన్, దాని కలర్ వేరియంట్‌లు కూడా వీటిలో స్పష్టంగా కనిపిస్తాయి. నివేదిక ప్రకారం ఫోన్ బ్లూ, గ్రాఫైట్, గ్రీన్, ఎల్లో కలర్స్‌లో లాంచ్ కానుంది.ఫోన్‌కు సంబంధించిన లీక్ అయిన రెండర్‌లను చూస్తే.. ఇది వలె అదే డిజైన్‌ను కలిగి ఉందని చెప్పవచ్చు. అది ఫోన్ వెనుక ప్యానెల్ డిజైన్ కావచ్చు, కెమెరా మాడ్యూల్ కావచ్చు లేదా పంచ్ హోల్ డిస్‌ప్లే కావచ్చు. అయితే, ఫ్రేమ్‌లో కొన్ని మార్పులు కనిపిస్తాయి. కొత్త ఫోన్‌లో ఫ్లాట్ డిజైన్ చూడవచ్చు.స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడితే ఫోన్ 6.7 అంగుళాల ప్లస్ డిస్‌ప్లేతో రావచ్చు. ఇది 120 రిఫ్రెష్ రేట్, 1900 %అత్ం% పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. దానిపై గొరిల్లా గ్లాస్ విక్టస్ం ప్రొటక్షన్ చూడవచ్చు. ఈ ఫోన్ కంపెనీ తాజా ప్రాసెసర్ 2400 తేలికపాటి వెర్షన్‌తో రావచ్చు. ఇది వెనుకవైపు 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరాను కలిగి ఉండవచ్చు. దానితో పాటు 12-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 8 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉంటాయి. 3%ం% జూమ్ సామర్థ్యాన్ని టెలిఫోటో లెన్స్‌లో చూడవచ్చు. అలానే ఇందులో 25 వాట్ల వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, 15 వాట్ల వైర్‌లెస్ ఛార్జింగ్ ఫోన్‌లో చూడవచ్చు.

మురళి మోహన్ కు షాక్
జయభేరికి నోటీసులు ఇచ్చిన హైడ్రా



హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులు కబ్జాకు గురికాకుండా ఉండడానికి తెలంగాణ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. అనుకున్నట్లుగానే హైడ్రా హైదరాబాద్ లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది.చెరువులను అక్రమించి కట్టిన కట్టడాలను కూల్చేస్తోంది. ఆక్రమణదారులు ఎవరైనా డొంట్ కేర్ అంటూ.. ముందుకెళ్తోంది. ఇప్పటికే 18 ఎకరాల భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది.మాదాపూర్ లో తుమ్మడికుంట చెరువు అక్రమించి కట్టిన ఎన్ కన్వెషన్ కొద్ది రోజుల క్రితం హైడ్రో కూల్చివేసింది. అలాగే దుర్గంచెరువు బఫర్ జోన్, ఎఫ్ టీఎల్ లో ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చింది. దీంతో హైడ్రాపై ప్రశంసలు కురుస్తున్నాయి. హైడ్రా ఇలానే ముందుకెళ్తే హైదరాబాద్ ను వరదల నుంచి కాపాడుకొవచ్చని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు.తాజాగా హైడ్రా సిని నటుడు, నిర్మాత, మురళి మోహన్ కు చెందిన జయభేరి షాకిచ్చింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని రంగశాల్ కుంట చెరువు ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ భాగీరథమ్మ చెరువును పరిశీలించారు. నోటీసులపై జయభేరీ సంస్థ ఇంకా స్పందించలేదు. అయితే చాలా మంది అక్రమార్కులు చెరువులు కుంటలు కబ్జా చేశారు.ఆ తర్వాత జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులుక లంచాలు ఇచ్చి నిర్మాణాలకు అనుమతి తీసుకున్నారు. నిర్మాలు చేపట్టారు. ఇప్పుడు వారికి నోటీసులు ఇస్తే కోర్టు వెళ్తున్నారు. తమకు అధికారులే ఇళ్లు కట్టుకోవడానికి పర్మిషన్.

పాకిస్తాన్ పంట పండింది..
భారీగా పెట్రోలియం నిక్షేపాలు గుర్తింపు..

ఆర్థిక సంక్షోభంతో బాధపడుతున్న దాయాది దేశం పాకిస్తాన్ భారీ జాక్‌పాట్ కొట్టింది. పాక్ పంట పండింది. పాకిస్తాన్ ప్రాదేశిక జలాల్లో భారీగా పెట్రోలియం, సహజవాయువు నిక్షేపాలను గుర్తించారు.వీటి ద్వారా పాక్ తన తలరాతను మార్చుకునే అవకాశం ఏర్పడింది. చమురు, గ్యాస్ నిల్వలను కనుగొనేందుకు స్నేహపూర్వక దేశం సహకారంతో మూడేళ్లు సర్వే చేశామని డాన్ న్యూస్ టీవీకి శుక్రవారం సీనియర్ భద్రతా అధికారి చెప్పారు. నివేదికల ప్రకారం.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద చమురు, సహజవాయువు నిక్షేపాలు ఉన్నట్లు తెలుస్తోంది.పెట్రోలియం, సమజవాయు నిక్షేపాలను గుర్తించేందుకు జియోగ్రాఫిక్ సర్వేకి పాకిస్తాన్ అనుమతించింది, పాక్ జలాల్లో విస్తారంగా ఉన్న నిల్వల గురించి సంబంధిత అధికారులు పాక్ ప్రభుత్వానికి తెలిపారు. "బ్లూ వాటర్ ఎకానమీ"గా పిలిచే ఈ నిక్షేపాల ద్వారా ప్రయోజనం పొందేందుకు అణ్వేషణ, బిడ్డింగ్ ప్రతిపాదన కోసం సమీక్ష నిర్వహిస్తున్నామని, వీటిని వెలికితీయడానికి చాలా ఏళ్లు పట్టొచ్చని, బావులు తవ్వడం, చమురు, సహజవాయువుని వెలికి తీసే ప్రక్రియ దీర్ఘకాలి ప్రయత్నం కావచ్చని, దీనికి మరిన్ని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమని సదరు అధికారి వెల్లడించారు.తెలుగు ఇండియన్ ఐడల్ 3 కంటెస్టెంట్స్ కు పవన్ కల్యాణ్ ప్రశంసలు ఆయిల్ అండ్ గ్యాస్



రెగ్యులేటరీ అథారిటీ(ఓగ్రా) మాజీ అధికారి మహ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ.. నిల్వలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, అంచనాలను అందుకుంటాయనే గ్యారెంటీ ఇప్పుడు లేదని చెప్పారు. అణ్వేషణకి 5 బిలియన్ డాలర్ల గణనీయమైన పెట్టుబడి అవసమరి, నిల్వలను వెలికి తీసేందుకు ఐదేళ్లు పట్టొచ్చని వివరించారు. నిల్వల పరిణామం, ఉత్పత్తి యొక్క పునరుద్ధరణ రేటు పాకిస్తాన్ ఇంధన అవసరాలను తీర్చగలవో లేదో నిర్ణయిస్తాయని చెప్పారు. గ్యాస్ నిల్వలు కనుగొనబడితే, ఎల్ఎన్‌పీ దిగుమతుల్ని భర్తీ చేయవచ్చు. చమురు నిల్వలు పాక్ ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించొచ్చని చెప్పారు. అయితే, నిల్వలను సరిగా విశ్లేషించి, అన్వేషన ప్రారంభించే వరకు ప్రస్తుత ఉత్సాహం చాలా వరకు ఊహాజనితమే అని ఆరిఫ్ హెచ్చరించారు.పాకిస్తాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న క్రమంలో ఈ ఆవిష్కరణ వెలుగులోకి వచ్చింది. 2022 భారీ వరదలు, వర్షాల తర్వాత పాకిస్తాన్ క్రమక్రమంగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. 2024లో కేవలం 1.7 శాతం వృద్ధి కలిగి ఉంటుందని ఆర్థిక సంస్థలు అంచనా వేశాయి. 2023 నాటికి మొత్తం విదేశీ రుణాలు 126 బిలియన్ డాలర్లకు పైగా ఉండటంతో దేశం అప్పుల పాలైంది. అధిక ద్రవ్యోల్బణం, క్షీణిస్తున్న విదేశీ నిల్వలు, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్లు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి.


చరిత్ర సృష్టించిన ఓలీపోప్ 147 ఏళ్ల
టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకే ఒక్కడు సచిన్ వల్ల కాలేదు

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు ఓలీపోప్ అరుదైన ఘనత సాధించాడు. శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.ఇంగ్లాండ్ రెగ్యులర్ టెస్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ గాయపడడంతో ఈ మ్యాచ్‌కు అతడి స్థానంలో ఓలీపోప్ నాయకత్వ బాధ్యతలను అందుకున్నాడు. శతకంతో చెలరేగాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. ఓలీపోప్ (103), హ్యారీ బ్రూక్ (8) క్రీజులో ఉన్నారు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ డేనియల్ లారెన్స్ (5) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. వన్‌డౌన్‌లో వచ్చిన ఓలీపోప్ మరో ఓపెనర్ బెన్ డకెట్ (79 బంతుల్లో 86 పరుగులు)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరు పోటాపోటీగా బౌండరీలు బాదుతూ లంక బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా బెన్‌డకెట్ చూడముచ్చటి షాట్లు ఆడుతూ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.మీ క్రియేటివిటీకి హ్యాట్సాఫ్.. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శతకం దిశగా దూసుకువెలుతున్న బెన్‌డకెట్‌ను మిలన్ రత్నాయక్ ఔట్ చేయడంతో 140 పరుగుల వద్ద ఇంగ్లాండ్ రెండో వికెట్ కోల్పోయింది. బెన్‌డకెట్-ఓలీపోప్ జోడీ 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రూట్ (13) విఫలమైనా కూడా హ్యారీ బ్రూక్‌తో కలిసి పోప్ మరో వికెట్ పడకుండా రోజును ముగించాడు. ఈ క్రమంలో పోప్ 102 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. టెస్టుల్లో ఇది అతడికి ఇది ఏడో సెంచరీ.ఈ క్రమంలో పోప్ ఓ



అరుదైన రికార్డును అందుకున్నాడు. పోప్ సాధించిన ఈ ఏడు శతకాలు కూడా వేర్వేరు జట్లపై సాధించడం విశేషం. రోహిత్ శర్మకు టీ20 ప్రపంచకప్ అందజేస్తున్న గణపతి.శ్రీలంకతో ఓవల్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ ఘనత అందుకున్నాడు.శతకం దిశగా దూసుకువెలుతున్న 147 టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓ ఆటగాడు తన మొదటి ఏడు సెంచరీలను ఏడు వేరువేరు ప్రత్యర్థులపై సాధించడం ఇదే తొలిసారి.బంగ్లాదేశ్‌తో సిరీస్‌కు ముందు.. జిమ్‌లో రోహిత్ శర్మ.. ఫోటోలు వైరల్.దక్షిణాఫ్రికా పై తొలి టెస్టు సెంచరీ చేసిన పోప్.. ఆ తరువాత న్యూజిలాండ్, పాకిస్తాన్, ఐర్లాండ్, భారత్, వెస్టిండీస్.

మరోసారి గొప్పమనసు చాటుకున్న రియల్ హీరో
సోనూసూద్.. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం



తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అవుతుంది. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. వరదల ప్రభావంతో ప్రజలు తినడానికి తిండి లేక..తాగేందుకు గుక్కెడు నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి తరుణంలో తాము ఉన్నామంటూ సినీ సెలబ్రిటీలు వరద బాధితులకు అండగా ఉంటున్నారు. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు భారీగా విరాళాలు ప్రకటించారు. తాజాగా సినీ నటుడు సోనూ సూద్ తెలుగు రాష్ట్రాలకు రూ.5కోట్లు విరాళం ప్రకటించారు.తెలుగు రాష్ట్రాలకు సోనూసూద్ భారీ విరాళం కష్టంలో ఉన్నవారికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తులలో సినీనటుడు సోనూసూద్ ఒకరు. కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాదు సోనూసూద్ సేవలు ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన సంగతి తెలిసిందే. సోనూసూద్ చేసిన సేవా కార్యక్రమాలకు యావత్ భారతదేశం అంతా శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది. కోట్లాది రూపాయలు ప్రజలకు విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సంపై స్పందించారు. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.2.5 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.2.5కోట్లు మొత్తం రూ.5కోట్లు విరాళంగా ప్రకటించారు.తాత్కాలిక షెల్టర్లను ఏర్పాటు చేసిన సోనూసూద్ వరదలతో తెలుగు రాష్ట్రాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి సోనూసూద్ చలించిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, మెడికల్ కిట్స్ అందించిన సంగతి తెలిసిందే. అంతేకాదు నివాసం కోల్పోయిన వారికి తాత్కాలిక షెల్టర్లు సైతం ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోనూసూద్ ఛారిటీ ఫౌండేషన్‌కు సంబంధించిన బృందం వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని సేవలు అందిస్తున్నాయి. సాయం కావాలంటే తనను సంప్రదించాలని సోనూసూద్ ఒక వీడియోను సైతం విడుదల చేసిన సంగతి తెలిసిదే. ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో తమ బృందం అవిశ్రాంతంగా పని చేస్తోందని చెప్పుకొచ్చారు. ఈ విపత్కర సమయంలో ఇరు రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అద్భుతంగా పనిచేస్తోందని సోనూసూద్ కొనియాడారు. వరదల కారణంగా చాలామంది జీవనోపాధి కోల్పోయారని... ఈ క్లిష్ట సమయంలో తమ వంతుగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సాయం కోసం supportus@soodcharityfoundation.orgను సంప్రదించాలని సోనూసూద్ కోరిన సంగతితెలిసిందే. సూచించారు.సోనూసూద్‌కు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్ ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా, తన స్వచ్ఛంద సంస్థ ద్వారా బృందాలను పంపించి ఆహారం, మెడిసిన్ అందించేందుకు ముందుకొచ్చిన సోనూసూద్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ తోడ్పాటు బలాన్నిస్తుంది అని కొనియాడారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టుకు నటుడు సోనూసూద్ స్పందించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు తన కుటుంబ సభ్యులని.. రెండు తెలుగు రాష్ట్రాలు తనకో రెండో ఇల్లని సోనూసూద్ వెల్లడించారు. వరద బాధితుల జీవితాలను సాధారణ స్థితికి తీసుకురావడం కోసం పవన్ కల్యాణ్ సారథ్యంలో పనిచేసేందుకు తాను సంసిద్ధమని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న సాయానికి సోనూసూద్ కృతజ్ఞతలు తెలియజేసిన సంగతి తెలిసిందే.

వీటిని రోజూ తింటే.. మార్పు మీ ఊహకు కూడా అందదు..

ఈ ఫొటోలో కనిపిస్తున్న బొబ్బర్లు అంటారు. మనలో చాలా మందికి వీటి గురించి తెలిసే ఉంటుంది. సాయంత్రం పూట స్నాక్స్‌లాగా వీటిని తీసుకుంటుంటారు. బొబ్బర్లను ప్రతీ రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇందులోని ఎన్నో మంచి గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంతకీ బొబ్బర్లు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బొబ్బర్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరంలో వైరస్ వ్యాప్తి చెందకుండా హానికర ట్యాక్సిన్లను నివారించడంలో బొబ్బర్లు ఉపయోగపడతాయి. పోషకాహార లోపం సమస్యను దూరం చేయడంలో బొబ్బర్లు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతీరోజూ కొన్ని బొబ్బర్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.బరువు తగ్గాలనుకుంటున్నారా.? అయితే సాయంత్రం ఆయిల్‌తో చేసిన స్నాక్స్ బదులుగా బొబ్బర్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో క్యాలరీలతోపాటు కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఇక బొబ్బర్లలో ఉండే ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణ సంబంధిత సమస్యలు దరిచేరవు. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడేవారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి.మధుమేహంతో బాధపడేవారికి కూడా ఇవి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని లో-గైసిమిక్ ఇండెక్స్ చాలా



ఆరోగ్యకరం. ఇవి బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి.రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో బొబ్బర్లు కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.బొబ్బర్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా మెరుగువుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ప్రోటీన్ కంటెంట్ చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com